# రోడ్ల మరమ్మత్తులకు రూ.300 కోట్లు అవసరం..

**- ముఖ్యమంత్రికి వివరించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**



**నంద్యాల, జూలై 12, ప్రభాతవార్త ప్రతినిధిః**
రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం సెక్రెటరియేట్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి హాజరయిన రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రోడ్ల పరిస్థితిని వివరించారు. రాష్ట్రంలో 4,151 కిలోమీటర్ల మీద రోడ్లపై గోతులున్నాయని ఈరోడ్లను తక్షణమే మరమ్మత్తు చేయాల్సి ఉంటుందని తెలిపారు. 2,936 కిలోమీటర్ల మీద మరికొన్ని రోడ్లు కూడ గోతులుగా ఉన్నట్లు తెలిపారు. మొత్తం రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల మేర రోడ్లు సరిగా లేవని గోతులమయంగా ఉన్నాయని తెలిపారు. వీటితక్షణ మరమ్మత్తుకు రూ.300 కోట్ల నిధులు అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఉన్నతాధికారులతో వీటిపై సమీక్షించి అత్యవసరమైన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. రోడ్ల మరమ్మత్తులు నిర్మాణాల్లో కొత్తమెరుగైన సాంకేతికతను ఉపయోగించే విషయమై తిరుపతి ఐఐటి, ఎస్ఆర్ఎం యూనివ ర్శిటిలకు చెందిన ప్రొఫెసర్లు,ప్రభుత్వ అధికారులు నిర్మాణ రంగ నిపుణులతో ఈసమావేశంలోముఖ్యమంత్రి చర్చించారు.


కర్నూలు । నంద్యాల
వార్త
13 జూలై, 2024 శనివారం పేజీలు 4


# ముచ్చుమర్రికి వెళ్ళకుండా బైరెడ్డి సిద్దార్థరెడ్డిని..
## అదుపులోకి తీసుకున్న పోలీసులు..!

**- బ్రాహ్మణకొట్కూరులో ఉద్రిక్తత - స్టేషన్ వద్ద బైఠాయించిన వైకాపా శ్రేణులు**





**నందికొట్కూరు, జూలై 12, ప్రభాతవార్త:** అత్యాచారానికి గురై ఆపై హత్యగావింపబడిన వాసంతి తల్లిదండ్రులను పరామర్శించేందుకు ముచ్చుమర్రికి శుక్రవారం బయలు దేరిన శాప్ మాజీ చైర్మన్ వైకాపా యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డిని బ్రాహ్మణకొట్కూరులో పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకొని స్తానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీంతో వైకాపా నాయకులు అడ్డుకొని సిద్దార్థరెడ్డిని వెంటనే విడుదల చేయాలని స్టేషన్ వద్ద ధర్నా చేపట్టడంతో బ్రాహ్మణకొట్కూరు తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సంధర్భంగా బైరెడ్డి సిద్దార్థరెడ్డి మాట్లాడుతు నా సొంత ఊరిలో జరిగిన సంఘటనపై పరామర్శించేందుకు వెళ్ళే హాక్కులేదా దీనిని కూడ రాజకీయం చేస్తున్నారా నన్ను అడ్డుకోవడం చూస్తే పోలీసులు రాజకీయ ఒత్తిళ్ళకు లోనయ్యారా లేక నేను వస్తే వాస్తవాలు బయటికి వస్తాయి అని అడ్డుకుంటున్నారా ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. తప్పని సరిగా ముచ్చుమర్రికి వెళ్ళాలని బైరెడ్డి సిద్దార్థరెడ్డి అనడంతో సి.ఐ. విజయబాస్కర్ మాట్లాడుతు భాధితలను బ్రాహ్మణకొట్కూరుకు పిలిపిస్తామని ఇక్కడే పరామర్శించాలని, ఇప్పటికే ముచ్చుమర్రిలో డిఐజి, ఇతర ఉన్నతాధికారులు గాలింపు చర్యలను పరిశీలిస్తున్నారని, అక్కడికి వెళితే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని మీరు అక్కడికి వద్దని సర్ది చెప్పి వాసంతి తల్లిదండ్రులను ఇక్కడికే పలిపిస్తామని చెప్పడంతో ఆయన శాంతించారు. ముచ్చుమర్రి నుండి వచ్చిన వాసంతి తల్లిదండ్రులతో బైరెడ్డి సిద్దార్థరెడ్డి జరిగిన సంఘటనపై వారితో మాట్లాడి విషయాలు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం ఆయన కర్నూలుకు బయలుదేరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సైలు నాగార్జున, లక్ష్మినారాయణ పోలీసులు గట్టి భంధోబస్తు నిర్వహించారు.

# 9యేళ్ల అమ్మాయి అత్యాచానికి గురయి.. హత్యచేసిన సంఘటన రాష్ట్రంలో సంచలనం..!

- వాసంతి శవం కోసం ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు ముమ్మరంగా గాలించిన ఫలితం శూన్యం
- అమ్మాయిని అత్యాచారంచేసిన బాలురను పోలీసు వాహనాల్లో ముచ్చుమర్రికి తరలింపు
- భారీగా తరలివచ్చి వాసంతి శవమైన చూపాలనీ ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ ముట్టడి





**పగిడ్యాల, జూలై 12, ప్రభాతవార్త :**
నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ఎల్లాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 5వతరగతికి చదువుతున్న వాసంతిని పాత ముచ్చుమర్రి జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న ముగ్గురు బాలురు అత్యాచారం చేసిన హత్య చేసిన సంఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సహితం స్పందించి ఖండించారు. ఈనెల 7వతేదీన ఆడుకోవడానికి పాత ముచ్చుమర్రి పార్కుదగ్గరకు వెళ్లింది. వాసంతి సాయంత్రం తిరికి ఇంటికి చేరుకుంటుందనీ తల్లిదండ్రులు బావించారు. అయితే రాకపోవడంతోగ్రామంలో అనువనువు గాలించినా ఫలితంలేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రెండవ తరతి చదువుతున్న అమ్మాయి ముగ్గురు వాసంతి అక్కను తీసుకుని వెళ్లారనీ సచారం ఇచ్చింది.
దీంతో పోలీసులు ముగ్గురు బాలురను విచారించగా వాసంతిని అత్యారారం చేసి హత్యచేసి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకంలో వేశామనీ చెప్పారు. దీంతో 9వతేదీ నుండి పుట్టీలు, ఇంజన్‌బోట్లద్వారా గాలించారు. ఎంపి బైరెడ్డి శబరి, మాజీ ఎంఎల్ఏ బైరెడిడ రాజశేఖరెడ్డి పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాలతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయినా వాసంతి ఆచూకి దొరకకపోవడంతో ఎపి ఎస్‌డిఆర్ఎఫ్ బలగాలు రంగంలోకి దింపారు రెండు గాలించినా శవం లభ్యంకాకపోవడంతో ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలతో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువలో అనువనువు ముమ్మరంగా గాలించినా ఫలితంలేకపోయింది. వాసంతి తల్లిదండ్రులతో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నందికొట్కూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ వద్ద పెత్త ఎత్తున ధర్నా నిర్వహించారు. వాసంతిని అత్యాచారం చేసి హత్యచేసిన ముగ్గురు బాలురను ముసుగులు వేయించి ముగ్గని వేరువేరుగా శుక్రవారం డిఐజి విజయరావు ఆధ్వర్యంలో పోలీసు వాహనాల్లో ముచ్చుమర్రి తీసుకొని వచ్చారు. అత్యాచారం చేసిన హత్యచేసిన ప్రదేశాలను చూయించారు. సమీపంలో ఉన్న బావి, స్మశాన వాటిక చూయించారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువను బాలురు చూపిస్తారనీ అందరు బావించారు. కానీ చూపించకపోవడంలో ఆశ్చర్యవేస్తుంది. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కాలువలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. అందులో మతలబు ఏమిటో ఎవ్వరికీ అంతుబట్టడం లేదనీ పలువురు చర్చించుకుంటున్నారు. పోలీసులల వాహనాలను దారిలో వస్తే వాహనాలను అడ్డుకోవాలనీ వాసంతి తరుపునవాల్మీకి సంఘం కులపెద్దలు సిద్దమయ్యారు. దీంతో ముందు జాగ్రత్తగా పోలీసులు వనములపాడుమీదుగా పగిడ్యాల నుండి నందికొట్కూరుకు తరలివెళ్లారు. దీంతో ఆగ్రహంతో ముచ్చుమర్రి బస్టాండు నుండి జిల్లా పరిషత్ పాఠవరకు అక్కడినుండి ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ వరకు గ్రామంలోభారీగా ర్యాలీ నిర్వహించారు. మా పాపను మాకు ఇవ్వండి, దహన సంస్కారాలైన చూసుకుంటామనీ తల్లిదండ్రులు కన్నీరు పర్యంతమయ్యారు. అనంతర పోలీసు స్టేషన్‌ను ముట్టడించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. రేపు ఉదయం కల్లా పరిష్కరిస్తామనీ ముచ్చుమర్రి ఎస్ఐ జయశేఖర్ హామీ ఇవ్వడంతో వాసంతి తల్లిదండ్రులు వారికి మద్దతు ఇచ్చి వాల్మీకి సంఘం పెద్దలు శాంతించారు.

# నాగనాథనహళ్లిలో దారుణం..!

- దళిత మహిళపై ట్రాక్టర్‌తో దాడి
- అక్కడికక్కడే మృతిచెందిన దళిత మహిళ గుండమ్మ
- అడ్డొచ్చిన పురుషోత్తంరెడ్డిపై దాడి చేసిన శ్రీకాంత్‌రెడ్డి, అతని అనుచరులు
- గొడవకు భూ తగాదానే కారణం..





**ఆదోని రూరల్, జూలై 12, ప్రభాతవార్త**
భూ తగాదా కారణంగా ఓ దళిత మహిళను ట్రాక్టర్‌తో దాడి చేసి చంపేసిన సంఘటన మండల పరిధిలోని నాగనాథనహల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. సర్వేనంబర్ 500డిలో 4ఎకరాల భూమిని 2019లో రాఘవేంద్రరెడ్డి(రామప్ప) చిన్నమ్మ(పిన్ని) తిరుమలమ్మతో గుండమ్మ కొనుగోలు చేసింది. అదే పొలాన్ని తిరుమలమ్మ భర్త సోమశేఖర్‌రెడ్డి తమకు అమ్మడానికి అగ్రిమెంట్ చేసి మృతిచెందారని అదే పొలాన్ని అక్రమంగా రిజిస్టర్ చేసుకున్నారని తరచూ గుండమ్మతో రాఘవేంద్రరెడ్డి గొడవ పడేవారు. అందులో భాగంగానే పొలం దున్నే విషయంలో ఇరువురు గత ఐదేళ్లుగా గొడవ పడుతున్నారు. హత్యకు వాడిన ట్రాక్టర్ గతంలో వైసిపి అధికారంలో ఉండడంతో రాఘవేంద్రరెడ్డి గమ్మున ఉన్నాడు. అయితే టిడిపి అధికారంలో రావడంతో శుక్రవారం ఆదోని కల్లుబావికి చెందిన పురుషోత్తంరెడ్డి సహకారంతో పొలం దున్నడానికి వెళ్లిన గుండమ్మపై రాఘవేంద్రరెడ్డి ప్రోద్బలంతో అతని కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి ట్రాక్టర్‌తో గుద్ది అడ్డొచ్చిన పురుషోత్తంరెడ్డిపై అతిదారుణంగా దాడి చేసి పరారయ్యారు. ఈ దాడిలో గుండమ్మ అక్కడికక్కడే మృతిచెందగా, పురుషోత్తంరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మృతురాలిని మరియు పురుషోత్తంరెడ్డిని ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేశారు. గుండమ్మ కుమారుడు కిషోర్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఇస్వి ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

## 'వార్త ప్రభావం'
# నేరేడు పళ్ల వ్యాపారంపై ఆర్టీసీ అధికారులు సీరియస్..

**- కోసిగి బస్టాండ్‌ను సందర్శించిన ఆదోని డిపో మేనేజర్..**

**కోసిగి, జూలై 12, ప్రభాతవార్త**
కోసిగి బస్టాండ్‌ను క్రమబద్ధీకరించి పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని, బస్సులు అన్ని కూడా ఖచ్చితంగా బస్టాండ్‌లోకి వచ్చిపోయేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆదోని ఆర్టీసి డిపో మేనేజర్ రాజగోపాల్ తెలిపారు.. కోసిగి బస్టాండ్‌లో నేరేడు పళ్ల వ్యాపారంఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు అనే శీర్షికన వార్త పేపర్‌లో వచ్చిన కథనానికి ఆర్టీసీ అధికారులు సీరియస్ అయ్యారు..దీంతో శుక్రవారం డిపో మేనేజర్‌తో పాటు సిబ్బంది కోసిగి బస్టాండ్‌ను సందర్శించారు.. బస్టాండ్‌లో ప్రయాణికులు నిలుచే చోట నేరేడు పళ్ల వ్యాపారాలు జరుగుతుండడం గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.. దీంతో ఎస్ఐ సతీష్‌కుమార్‌తన సిబ్బందితో బస్టాండ్‌కు వచ్చి నేరేడు పళ్లు విక్రయిస్తున్న వారిని వారించి అక్కడి నుండి వ్యాపారాలను తీసేయాలనిహెచ్చరించారు.. ఇకపై బస్టాండ్ ఆవరణంలో ఇలాంటి వ్యాపారాలు కొనసాగించి ప్రయాణికులకు, బస్సులకు అంతరాయం కలిగిస్తే..తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు..ముఖ్యంగా బస్సులు స్టాండ్‌లోకి వచ్చే సమయంలో ఆటోలు అడ్డంగా పెడితేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఆటోలను బస్టాండ్ బయటే ఉంచుకోవాలని సూచించారు.. ఆర్టీసీ డిఎం రాజగోపాల్‌మాట్లాడుతూ బస్సులన్నీ కూడా స్టాండ్‌లో వాటికి కేటాయించిన స్థానాల్లో నిలపాలని, డ్రైవర్లు ఈ సూచనలు పాటించి క్రమశిక్షణ తోవిదులు నిర్వహించాని కోరారు.. వీరి వెంట ఆర్టీసి సిబ్బంది ఎస్‌టిఐ రాఘవేంద్ర, పార్వతీశం,కోడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

# గూడు చెదిరింది.. గోడు మిగిలింది..!

- చెంచుల జీవనం దుర్భరం..
- ఉపాధి పనులు లేక భారంగా మారిన కుటుంబ పోషణ
- పత్తాలేని ఐటిడిఏ అధికారులు







**పాములపాడు, జూలై 12, ప్రభాతవార్త ః**
నల్లమల అటవీ సమీప ప్రాంతాల్లో నివశిస్తున్న చెంచు గిరిజనుల జీవనం దుర్భరంగా మారింది. గూడు చెదిరి...గోడు మిగలడంతో చెంచులు పడుతున్న అవస్థలు అన్నిఇన్ని కావు. పాలకులు, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా వెరసి చెంచు గిరిజనులు నేటికి అభివృద్దికి అమడదూరంలోనే ఉండాల్సిన దుసి ్థతి దాపురించింది. ఈకోవలోనే పాములపాడు మండలం వేంపెంట గ్రామంలో చెంచుగిరిజన గూడెంలో గృహాలు శిథిలమైన ఏవరు పట్టించుకున్న పాపన పోలేదు. చెంచు గిరిజనుల అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలంలోని గిరిజన సమీకృత అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసినా ఫలితం కానరావడం లేదు. గత ప్రభుత్వ హయాంలో ఐటిడిఏకు పూర్తిగా నిధులు కేటాయించకపోవడంతో పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందన్న విమర్శలు వెల్లువెతు ్తున్నాయి. కాగ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 42 చెంచుగూడెలు ఉండగా అందులో వేంపెంట చెంచుగిరిజన గూడెం ఒకటి. 42 చెంచుగూడెలలో దాదాపు 8 వేల మంది చెంచు గిరిజనుల జనాభా ఉండోచ్చని అధికారుల గణాంకాలు పేర్కొన్నాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత ్సరాలు దాటినా గూడెంలలో సౌకర్యాలు లేక నేటికి టార్పాలిన్లతో ఏర్పాటు చేసుకున్న గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారు. గృహాలు దెబ ్బతిని ఏళ్లు గడుస్తున్నా ఐటిడిఏ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగానే వ్యవహరిస్తున్నారే తప్ప వారి అభివృద్దికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈనేపథ్యంలో వేంపెంట చెంచుగిరిజన గూడెంలో దాదాపు 42 కుటుంబాలు నివసిస్తున్నాయి. అందులో కొందరికి జగనన్న కాలనీలో ఇళ్ళస్థలాలు కేటాయించినా నేటికి గృహనిర్మాణాలు కార్యరూపం దాల్చకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. చెంచు గిరిజనులకు ప్రతే ్యకంగా ఉపాధిహామి పథకం కింద నెలలో 15 రోజులు కల్పించేవారు. అయితే చెంచు గిరిజనులకు కూడ జనరల్ ఉపాధిహామి పథకం కింద చేర్చడంతో ప్రస్తుతం వారికి పనులు లేకపోవడంతో కుటుం పోషణ కూడ భారంగా మారింది. గూడెంలో తాగునీటి మీనిట్యాంకు మరమ్మత్తులకు గుం ్యింది. ప్రతియేటా వర్షాకాలంలో చెంచు గిరిజనులకు టార్పాలిన్లు పంపిణి చేసేవారు. ప్రస్తుతం టార్పాన్ల పంపిణి కూడ నిధులు లేక అటకెక్కింది. శిథిలమైన గృహాలస్థానంలో కొత్తగా గృహనిర్మాణాలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు. అంతేకాకుండా 2009లో సంబవించిన వరదల వల్ల చెంచుగిరిజన భూముల్లో మట్టి కోతకు గుయింది. ఇంతవరకు మట్టి తరలించి పొలాలను సాగులోకి తీసుకురాకపోవడంతో గిరిజనులు వ్యవసాయానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. సమస్యలతో గూడెంలు సతమతమవుతున్న ఐటిడిఏ అధికారులు మాత్రం పత్తాలేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెంచు గిరిజనుల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి ప్రతే ్యక చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

**- మధ్యాహ్నభోజన పథకం అమలుపై ప్రత్యేక దృష్టిసారించండి: జిల్లా కలెక్టరు**



**నంద్యాల జూలై 12, ప్రభాతవార్త ప్రతినిధిః**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికి నాణ్యమైన విద్యను అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని జిల్లకలెక్టరు జి రాజకుమారి ఉపాధ్యాయులను అదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను ఆమె అకస్మిక తనిఖీ చేశారు. జిల్లా కలెక్టరు జి రాజకమారి మాట్లాడుతూ విద్యార్థినులకు గుణాత్మకమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు శ్రద్ద తీసుకోవాలన్నారు. గ సంవత ్సరం ఉత్తీర్ణతశాతంపై అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నభోజన పథక అములపై ప్రతే ్యక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటు ఖచ్చితంగా యూనిఫాం ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధానోపాధా ్యయులను అదేశించారు. అలాగే టాయిలెట్స్, బాత్‌రూంలు, చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుద్యలోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. పాఠశాలలోని తాగునీటి ట్యాప్‌లను పరిశీలిస్తు శుద్దజలం అందిస్తున్నారా లేదా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంసరఫరా చేసిన స్టూడెంట్ కిట్స్‌లోని పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు, ఇతర పరిసరాలను ఖచ్చితంగా తెచ్చుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు పద్మావతిని అదేశించారు. పాఠశాలలోని విద్యారు ్థలందరు కచ్చితంగా పాఠశాలకు హాజరయ్యే చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలను గదులను పరిశీలిస్తు విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే వంటశాలను పరిశీలించి ఆహారపదార్థాల మెనుపై వంట ఏజెన్సీతో వివరాలు తెలుసుకున్నారు.

# ఏపీకి బ్రాండ్ అంబాసిడర్ సిఎం చంద్రబాబు



**కర్నూలు హాస్పిటల్, జూలై 12, ప్రభాతవార్తః**
ఆంధ్రప్రదేశ్‌కు సిఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తమప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విశాఖపట ్నంలోని నోవోటెల్ హోటల్‌లో ఆయన పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రముఖులు సిఐఐ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈసంరద్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టెందుకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలను కోరినట్లు మంత్రి తెలిపారు. పారిశ్రామిక వేత్తలకు మెరుగైన రాయితీలు ఇవ్వడంతో పాటు పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ముందు ఉంటామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిఔ అయ్యాక పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్ట ెందుకుసుముఖత వ్యక ్తం చేస్తున్నట్లు మంత్రి టీజీ పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో పారిశ్రామిక వేత్తలు, సిఐఐ సభ్యులు చాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరు మర్యాద పూర్వకముగా కలిసిన ఎర్రబోతుల, భూమా





**నంద్యాల. జూలై 12, ప్రభాతవార్తప్రతినిధి**
జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించిన జి.రాజకుమారి ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతు పాపిరెడ్డి మర్యాద పూర్వకముగా కలిశారు. శుక్రవారము ఉదయం కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కలెక్టరు రాజకుమారిని కలిపి శుభాకాంక్షలు తెలిపారు అనంతరము అళ్లగడ్డ యంయల్ఏ భూమా అఖిల ప్రియ కలెక్టరును కలిసి పుష్పగుచ్చము అందించి శుబాకాంక్షలు తెలిపారు. అనంతరము ఇరువురు రాజకీయ ప్రముఖులు చైర్మన్, యంయల్‌లు కలెక్టరుతో కాసేపు ముచ్చటించారు.

# నంద్యాలజిల్లా సర్వోన్నతాధికారిని కలసిన శ్రీశైలం ఈఓ



**శ్రీశైలంప్రాజెక్టు, జులై12, ప్రభాతవార్త**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం కార్య నిర్వహణాధికారి డి.పెద్ది రాజు శుక్ర వారం నాడు నంద్యాల జిల్లా నూతన సర్వోన్నతాధికారి అయిన జి.రాజకు మారి ఐఎఎస్‌ను చవారి తన కార్యలయ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలసారు. ఈ సంద ర్భంగా ఈఓ స్వామివారి కండువా, ప్రసాదాన్ని అందజేసారు.

## శ్రీశైలక్షేత్ర గ్రామ దేవతకు విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై12, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించ బడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకు మార్చనలు జరిపించ బడా ్డయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రదాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్ర మం నిర్విఘ ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యా ణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ

**హొళగుంద, జూలై 12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో బసవన్న ఆలయ నిర్మాణం కోసం భూమిపూజ చేసి పనులు ప్రారంభించినట్లు గ్రామస్తులు జక్కన్నచారి, బసవరాజు, సిద్దప్ప, నాగరాజు తెలిపారు. ఈ సంద ర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ పురోహితుడు ఈశ్వరయ్య స్వామి ఆద్వవర్యంలో భూమిపూజ చేశామన్నారు. ఆలయ నిర్మాణం కోసం భక్తులు చేయిచేయి కలిపి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రతిఒక్కరు సహకరించాలని వారు కోరారు.



## నీటి సమస్యను పరిష్కరించిన టిడిపి నాయకలు



**బండిఆత్మకూరు, జూలై 12, ప్రభాతవార్త:** మండలంలోని వెంగల్‌రెడ్డి పేట గ్రామంలో గత పదిరోజులుగా బీసీ కాలనీ ప్రజలు తాగునీటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవిషయమై గ్రామస్థులు గ్రామ టిడిపి నాయకులు శ్రీనివాసులకు తెలియజేయగా వెంటనే స్పందించి నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డితో మాట్లాడి తక్షణమే బోరు వేయించి పైపులైన్ ద్వారా గ్రామ ప్రజల నీటి కష్టాలు తొలగించారు. సమస్య తనదగ్గరకు రాగానే తక్కువ సమయంలోనే గ్రామంలో పెద్ద సమస్య నీటి కొరతను పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈయన వెంట రామకృష్ణ, ఉశేనయ్య, డి శ్రీనివాసులు, లక్ష్మీరెడ్డి, టిడిపి నాయకులు, బిసి కాలనీ ప్రజలు ఉన్నారు.

## బాలికల కళాశాలలో ఆర్‌ఓ ప్లాంట్ ద్వారా తాగునీరు అందించాలి



**ఆదోని రూరల్, జూలై 12, ప్రభాతవార్త :** ప్రభుత్వ బాలికల కళాశాలలో విద్యార్థులకు ఆర్ఓ ప్లాంట్ ద్వారా తాగునీరు అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, శశిధర్, సూరి, గణేష్‌లు అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో పట్టణంలో ఉన్న బాలికల జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ బృందం పర్యటించి కళాశాలలో ఉన్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల కళాశాలలో ఉన్న ఆర్ఓ ప్లాంట్‌ను ఉపయోగించుకోకుండ నిర్లక్ష్యం చేస్తున్న కళాశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆర్ఓ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు తాగునీరు అందించాలన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాశాల ప్రారంభమై నెలరోజులు కావస్తున్నా పాఠ్యపుస్తకాలు అందించకపోవడం భాదాకరమన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు యశ్వంత్, రామాంజి, శీను, అయ్యప్ప పాల్గొన్నారు.

## కుమార స్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై12, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కొసం షష్టి తిథి పురస్కరించుకొని దేవస్థానం శుక్రవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్య స్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కలా ్యణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉధ్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, జనులకు ఆయారారోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వా ములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్ర హ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాల తోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## భూవివాద గొడవలు ఉన్న హత్య చేసేంతవరకు దారి తీయకూడదు..!

**– కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ యాదవ్**

**ఆదోని, జూలై 12, ప్రభాతవార్త :** ఎంత భూ వివాద గొడవలు ఉన్న హత్య చేసేంతవరకు దారి తీయకూడదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్ జ్ రమేష్ యాదవ్ అన్నారు. నాగనాథనహళ్లి గ్రామంలో భూవివాదంలో జరిగిన మహిళ హత్యను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎంత భూ వివాద గొడవలు ఉన్నా చట్టపరంగా పోరాటం చేయాలి కానీ మనిషిని చంపేంత ఘోరం చేయకూడదని అన్నారు. ఈ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని పోలీస్ యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏదిఏమైనా ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చట్టపరమైన సహాయ సహకారాలు కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నారు.



## తల్లికి వందనం పథకంపై మార్గదర్శకాలు ఖరారు కాలేదు

**నంద్యాల విద్య, జూలై 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇచ్చే తల్లికి వందనం కార్యక్రమంపై పథకంపై మార్గదర్శకాలు ఇంకా ఖరారుకాలేదని పాఠశాల విద్యాకార్యదర్శి రాజు ఉత్తర్వులు జారీచేశారు. ఇటీవల జారీచేసి జీఓనం.29లో అధార్‌వినియోగించుటకు మాత్రమే గజిట్ పబ్లికేషన్ ఇవ్వడం జరిగిందని ఇది కేంద్రప్రభుత్వ అధార్ నిబంధనలకనుగుణంగా తీసుకున్న చర్య మాత్రమేనని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం సంబంధించి ఇప్పటి వరకు ఎటువంటి మార్గదర్శకాలు జారీచేయలేదన్నారు. కొన్నివార్తపత్రికల్లో సామాజిక మాధ్యమాల్లో ఈజిఓను చూపిస్తు తల్లికి వందనం పథకం పేరిట తప్పుడు ప్రచారం జరుగుతున్నదని ఇలాంటి వాటినినమ్మవద్దని కార్యదర్శి అదేశించారు. కేంద్ర ప్రభుత్వ యొక్క అదార్ చట్టం అనుబంధ నిబంధనల మేరకు రాష్ట్ర ప్రభుత్వంలోని అన్నిప్రభుత్వశాఖలు ఏవైనాపథకాల యొక్క లబ్దిదారులను గుర్తించడానికి అధార్ ఉపయోగించదలిచినచో కేంద్ర ప్రభుత్వ అదీనంలని ఉడాయి సంస్థ నుంచి అనుతులు పొందాల్సి ఉంటుంది. దీనికి అనుగుణంగాన జీఓను జారీచేయడం జరిగిందని వివరించారు. ఈపథకం మార్గదర్శకాలు, విధి విధానాలు ప్రభుత్వం రూపొందించినతరువాత తెలియజేయ బడుతుందని ఆయన పేర్కొన్నారు.

## ముచ్చుమర్రి వాసంతి కుటుంబానికి న్యాయం చేయాలి



**కొత్లపల్లి, జూలై 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో 9 సంవత ్సరాల మైనర్ బాలిక వాసంతిపై హత్యచేసిన నిందితులను వెంటనే శిక్షించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె దినేష్‌కుమార్ డిమాండ్ చేవారు. ఈంసదర్భంగా వారు మాట్లాడుతూ 9 సంవత ్సరాల చిన్నారి వాసంతి కుటుంబానికి న్యాయం చేయాలని నందికోట్కూరు నియోజకవర్గ విద్యార్థుల సంఘాల అధ్వర ్యంలో విద్యాసంస్థలు బంద్ కొత్తపల్లి మండలవా ్యప్తంగా ఇవ్వడం జరిగింది. బాలిక వాసంతిపై అత్యాచారం చేసి ముచ్చుమర్రి ఎత్తిపోతుల కాల్వలో వేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా వాసంతికుటుంబాన్ని ప్రభుత్వమేఅన్ని విధాలుగా అదుకొని వాసంతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఎన్నిప్రభుత్వాలు మారినా పుట్టిన పసికందు పిల్లల నుండి 70, 80 ఏళ్ళపైబడిన వారిపై అత్యాచారాలు, మానబంగాలు అగడం లేదన్నారు. అభంశుభం తెలియని వాసంతిని అటలాడుతున్న బాలికను తీసుకెళ్లి హత్యచేశారని వారిని వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో కూడ మద్యం బెల్టుషాపులునిర్వహించడం వల్ల అత్యాచారాలు, మానబంగాలు జరుగుతున్నాయని వారన్నారు. గ్రామాల్లోఉన్న మద్యం, బెల్టుషాపులను వెంటనే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మహిళలకు, విద్యార్థులకు ప్రభుత్వమే చట్టాలపై అవగాహన కల్పించాలని వారు కోరారు. వాసంతి కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం రూ.50 లక్షలు ఇచ్చి వాసంతి కుటుంబంలో ప్రభుత్వం ఉద్యోగం కలి ్పంచాలని వారు డిమాండ్ చేశారు. వాసంతి మృతిపై సమగ్ర విచారణచేసి వాసంతి కుటుంబానికి న్యాయం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. అదేవిధంగా మహిళలపై జరిగే అత్యాచారాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాసంతికుటుంబానిని న్యాయం జరగకపోతే భారతవిద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో రాష్ట్రవ్యాప ్తంగా బంద్ కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈబంద్ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ నాయకులు సాయిదిలిఫ్, లింగేష్, భరత్ రాజు విద్యార్థులు మద్ ్దతు తెలిపారు.

## టైలర్ల అసోసియేషన్ ఏర్పాటు



**అవుకు, జూలై 12, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని టైలర్లు శుక్రవారం అసోసియేషన్ ఏర్పాటు చేశారు. మండలంలోని టైలర్లు అందరు శివాలయంలో సమావేశం నిర్వహించి కొత్త యూనియన్‌గా ఏర్పడడం జరిగింది. ఈయూనియన్‌కు ప్రసిడెంట్‌గా వెంకటసుబ్బయ్యను వైస్ ప్రసిడెంట్‌గా కునుకుంట్ల మద్దిలేటి, సెక్రెటరీగా మునాఫ్, వైస్ సెక్రెటరీగా రామసుబ్బయ్య, ట్రెజరర్‌గా కంబగిరి రాముడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ టైలర్ల యొక్క సమస్యలపై పోరాడతామని వారు తెలిపారు. నూతనంగా ఏర్పడిన యూనియన్‌కు టైలర్లంలదరు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో టైలర్ బాలయ్య, మౌలాలి, పవన్, కలాదర్, తిమ్మయ్య, టైలర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా డ్రై డే

**కర్నూలు మున్సిపల్, జూలై 12, ప్రభాతవార్త:** నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రతిశుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనరు ఏ భార్గవ్ తేజ అన్నారు. శుక్రవారం నగరవ్యాప్తంగా ఆరోగ్యసహాయకుడు శానిటేషన్ సెక్రెటరీ సిబ్బంది ద్వారా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి పరిసరాల్లో నిల్వఉన్న నీటిని తొలగించినట్లు కమిషనరు వెల్లడించారు. అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించినట్లు కమిషనరు పేర్కొన్నారు.



## అగ్నివీర్ సైన్యంలో పనిచేసిన వారికి 10 శాతం రిజర్వేషన్

**-కేంద్ర ప్రభుత్వం**



**నంద్యాల విద్య, జూలై 12, ప్రభాతవార్త:** అగ్నివీర్ సైన్యంలోపనిచేసిన మాజీ సైనికులకు కేంద్ర పారా మిలిటరీ బలగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు సిఐఎస్ఎఫ్, బిఎస్ఎఫ్‌లు ప్రకటించాయి. భవిష్యత్తులో చేపట్టే కానిస్టేబుల్ నియామకాల్లో 10 శాతం మాజీ అగ్నివీర్‌లకు రిజర్వు చేస్తున ్నట్లు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్స్ సెస్ రిక్రూట్‌మెంట్‌లో మాజీ అగ్నిమాపక సిబ్బందికి కూడ 10 శాతం రిజర్వేషన్లు హోంమంత్రిత్వశాఖ నిర్ణయించింది. గత కొన్నిసంవత ్సరాలుగా అగ్నివీర్ సైనికులైన ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నావిలో పనిచేసు ్తన్న వారి భవితవ్యంపై తలెత్తుతున్న ప్రశ్నలకు స్వస్థిపలికేందుకు మోడీ ప్రభుత్వం ఈచర్య తీసుకుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్నఈచర ్య అగ్నివీర్ పథకం కింద నాలుగు సంవత ్సరాలు దేశానికి సేవ చేసిన యువతకు ప్రయోజనం కలుగుతుందన్నారు. సెంట్రల్ రిజర్వు పోలీస్ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్), బార్డర్ సెక్యూరిటి ఫోర్స్ (బిఎస్ఎఫ్) సెంట్రల్ ఇండస్ట్రీయల్ సెక్యూరిటి ఫోర్స్ (సిఐఎస్ఎఫ్)ఇండో టిబెటన్ బార్డర్ పోలీస్ (ఐటిబిపి)తో సహా అన్ని కేంద్ర బలగాల్లోని పనిచేసే వారికి ఈరిజర్వేషన్లు వర్తి ్తస్తాయని ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు.

## భాదిత కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే పార్థసారథి

**ఆదోని, జూలై 12, ప్రభాతవార్త :** విజయనగర్ కాలనీలో పూరిగుడిసె దగ్ధమై రోడ్డున పడ్డ భాదిత కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. విజయనగర్ కాలనీలో పూరిగుడిసె దగ్ధమైందన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పార్థసారథి వెంటనే ఘటన స్థలానికి చేరుకుని భాదితులను పరామర్శించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఘటనా స్థలంలో ఆ గుడిసెలను చూసి అక్కడ గుడిసెలకు అంటిపెట్టుకున్న వైర్లను చూసిన ఎమ్మెల్యే వెంటనే అధికారులతో మాట్లాడి కరెంటు వైర్లను తొలగించే ప్రయత్నం చేస్తామని స్థానికులకు మాట ఇచ్చారు.



## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు, జూలై12, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)శుక్రవారంనాడు శ్రీ దాలిపర్తి దుర్గా నరసింహరావు, చల్లపల్లి వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహగణపతివ, గరుడగమన తవ, శివాష్టకం, శివశివ భవభవ, శంభోమహదేవ, చంద్రశేఖరాష్టకం, అర్థనారీశ్వరం, తదితర గీతాలకు, అష్టకాలకు చైత్ర, తన్మయి, చరిత, హర్షవర్ధిని తదితరులు నృత్య ప్రదర్శన చేసారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## ఘనంగా ప్రారంభమైన పెట్టెల మహోత్సవ వేడుకలు



**కోవెలకుంట్ల, జూలై 12, ప్రభాతవార్త :** మొహరము వేడుకలు అరంభము కావడముతో అన్ని పీర్ల చావిడిల వద్ద పీర్లను ప్రతిష్టించారు. అ ందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలో పెద్ద మకానం వద్ద పెట్టేలో పీర్లను తెచ్చి ప్రతిష్టి ంచారు. ఈసందర్భముగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. పట్టెల మహోత్సవములో కులాలకు అతీతంగా భక్తులు పాల్గొని ప్రార్ధనలు చేశారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం..నలుగురు ఆరెస్టు



**ఎమ్మిగనూరు క్రైం జూలై, 12 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, సెబ్ అడిషనల్ ఎస్పీ నాగరాజు, ఎన్ఫోర్సె మెంట్ సూపరి ంటెండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని వివిధ కాలనీలలో జరిపిన దాడులలో మంత్రాలయం మండలంలోని రాంపురం గ్రామ సమీపంలో అక్రమ మద్యం తరలిస్తున్న ముల్లా మహబూబ్, చాపల బాబు, కచాపురం గ్రామానికి చెందిన బోయ ఈరన్న, బోయ రాఘవేంద్రలను ఆరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుండి 240 (180ఎంఎల్) టై టా ప్యాకెట్లు, 480 (90 ఎంఎల్) టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని ఒక ఆటోను సీజ్ చేసినట్లు ఎమ్మిగనూరు సెబ్ సిఐ భార్గవ్ రెడ్డి తెలిపారు. ఈ టెట్రా ప్యాకెట్లు విలువ మార్కెట్‌లో రూ. లక్ష ఉంటుందని తెలిపారు. ఈ నలుగురిని కోర్టుకు హాజరు పరచి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ సత్యనారయణ, కానిస్టేబుల్స్ లింగ ప్రసాద్, రబ్బాని, భరత్, నరసింహ రెడ్డి, లక్ష్మన్నలు పాల్గొన్నారు. ప్రజలు అక్రమ మద్యం గురించి ఫిర్యాదు చేయాలనుకుంటే సెల్: 94409602579 కు ఫోన్ చేసి సమాచారం తెలియచేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## నగర పంచాయతీ కమిషనర్ పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

బేతంచెర్ల, జూలై 12, ప్రభాతవార్త: స్థానిక నగర పంచాయితీ కమిషనర్ మానసికంగా వేధిస్తున్నాడని సచివాలయ ఓ సచివాలయ ఉద్యోగి శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించింది. కర్నూలుకు చెందిన సచివాలయ ఉద్యోగి బేతంచెర్ల మున్సిపాలిటీ పరిధిలో గల ఓ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుంది. అయితే గత ఆరు నెలలుగా మున్సిపల్ ఆఫీస్‌లో పనిచేయాలని తనకు ఎదుటనే కూర్చోని విధులు నిర్వహించాలని చెప్పడంతో అధికారే కదా అని తాను ఎంత ఓర్చుకుని వెలుతున్నప్పటికి మానసికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాక ఆఫీస్‌లో అందరి వెళ్లినా ఏదో ఒక పని చెబుతూ తనను ఇంటికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వకుండా వేధిస్తున్నాడని తెలిపింది. అలాగే అసభ్య పదజాలంతో మాట్లాడుతూ విధులకు ఆటంకం కలుగజేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. దీని పై అధికారులు విచారణ చేస్తామని తెలిపినట్లు తెలిసింది.

## హాస్టల్ మరమ్మతులకు నిధులు మంజూరు

**ఆదోనిలీగల్, జూలై12, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్ మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ.14 లక్షలు నిధులను శుక్రవారం విడుదల చేసిది. వసతిగృహంలో నెలకొన్న సమస్యలపై బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలుమార్లు సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ, ఎమ్మెల్యే పార్థసారథి, జిల్లా వెల్ఫేర్ ఆఫీసంర వెంకటలక్ష్మి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలను అందించడంతో నేడు నిధులను మంజూరు చేశారని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరినాయుడు శుక్రవారం తెలిపారు. బీసీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలుమార్లు హాస్టల్‌ను సందర్శించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతోనే మరమ్మతుల కోసం నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని చెప్పారు. భవనం పైకప్పు, పిల్లర్లు, మరమ్మతుల కోసం ఖర్చు చేయనున్నారన్నారు. కొత్తగా అడ్మిషన్లు చేపట్టాలని అధికారులను కోరగా, ఇప్పటివరకు 20 మంది విద్యార్థులను అదనంగా చేర్చుకున్నట్లువార్డెన్ చెప్పారన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసంభవనాలకు పూర్తిస్థాయిఓ మరమ్మతులు చేపట్టాలని, నాణ్యమైన భోజనం వడ్డించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

## ఎంపిఈఓల సమస్యల పరిష్కారానికి మంత్రిహామీ

**మంత్రాలయం, జూలై 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ఎంపిఈఓల సమస్యల పరిష్కారానికి వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చినట్లు ఎంపిఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేగారి బసవరాజు అన్నారు. శుక్రవారం ఎంపిఈఓల సమస్యలు పరిష్కరించాలని ఆయనకు విన్నవించినట్లు తెలిపారు. అనంతరం మంత్రిని దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అనిల్, నారాయణ జనరల్ సెక్రటరీ శశిబాబు, సెక్రటరీ రామాంజినేయులు, కోశాధికారి పురుషోత్తంరెడ్డి, అశోక్‌కుమార్, ప్రశాంత్‌బాబు, ఫనికుమార్, మోహన్, మల్లేష్, భవాని, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18, 19 పూర్వ ఆర్జేడిపై అక్రమాలపై విచారణ

**నంద్యాల విద్య, జూలై 12, ప్రభాతవార్త :** కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు ఉమ్మడి జిల్లాల పూర్వపు ఆర్జేడిగా పనిచేసి ప్రభుత్వానికి సరెండర్ చేసిన వై రాఘవరెడ్డిపై ఈనెల 18,19తేదిల్లో బహిరంగ విచారణ నిర్వహిస్తున్నట్లు విచారణాధికారి రాష్ట్ర పబ్లిక్ లైబ్రరీ డైరెక్టరు డా.ఎమా ్మర్ ప్రసన్నకుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఈనెల 8, 9న ఉండాల్సిన విచారణ ఈనెల 18,19లో బహిరంగంగా విచారణ నిర్వహిస్తున్నారు. గతంలో ఆర్జేడిగా పనిచేసిన రాఘవరెడ్డిపై రాయలసీమ జిల్లాల్లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిలు విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిరా ్యదు మేరకు రాఘవరెడ్డిని విధుల నుంచి తప్పించి ప్రభుత్వానికి సరెండర్ చేశారు. అతను విధుల్లో ఉంటే విచారణకు అటంకం అని అతన్ని తప్పించారు. అతనిపై బహిరంగంగా ఫిర్యాదుచేసిన వారు అధారాలతో ఈనెల 18,19 తేదిల్లో కడప జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆయన అదేశించారు.

# అంకితభావంతో విధులు నిర్వహించండి



కర్నూలు మున్సివల్, జూలై 12, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించాలని నగర మేయర్ బి వై రామయ్య నూతనంగా ఉద్యోగం పొందిన వారికి సూచించారు. కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అర్హత సాధించిన ఇద్దరికి శుక్రవారం మేయర్ నగర పాలక కార్యాలయంలో తన చాంబర్‌లో నియామక పత్రాలు అందజేశారు. నగర పాలకలో వివిధ కారణలతో మృతిచెందిన ప్రజారోగ్య విభాగానికి చెందిన కీ.శే.బి అయ్యన్నస్థానంలో ఆయన కుమారుడు బి శ్రీనివాసులుకి పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా, పట్టణ ప్రణాళిక విభాగంలో కీ.శే.బి అమర్‌నాథ్ కుమారుడు బి శ్యాంబాబుకి సబార్డినేట్‌గా నియమించారు. ఈకార్యక్రమంలో మేనేజరు చిన్నరాముడు, సీనియర్ అసిస్టెంటు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుకు ఆదోనిలోనే అద్భుతమైన చికిత్స...

**– రూ.40 వేలు విలువ గల ఇంజెక్షన్ అందుబాటులో...– ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యం– ఆస్పత్రి సూపరింటెండెంట్**



ఆదోనిలీగల్, జూలై12, ప్రభాతవార్త; ఆస్పత్రి గత చరిత్ర ఏమోగానీ.. ప్రస్తుతం వివిధ రకాల రోగాలతో వచ్చే రోగులకు ఆదోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(ఏరియా ఆస్పత్రి)లో మెరుగైన వైద్యం లభిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. గుండెపోటు (హార్ట్ స్ట్రోక్)కు ఆస్పత్రిలో రూ.40 వేలు విలువ గల ఇంజక్షన్ లభిస్తుందని తెలిపారు.

**– గుండెపోటు లక్షణాలు :** ఛాతిలో నొప్పి, ఆయాసం రావడం, కడుపులో మంట, తల తిరగడం, చేతులు లాగడం, కళ్లు తిరగడం లాంటివి సంభవిస్తాయన్నారు. పై లక్షనాలు కనిపించిన వెంటనే ఆస్పత్రికి వెళ్లి డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

**– రోజురోజుకు పెరుగుతున్న ఓపీలు :** గతంలో ఈ ఆస్పత్రిలో రోజుకు రోగుల సంఖ్యలో 400 నుంచి 500 వరకు ఉండేదని, ప్రస్తుతం రోజుకు ఓపీ స్లిప్‌లు 800 వరకు వస్తున్నాయన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 340 బెడ్లు(మంచాలు) ఉన్నాయన్నారు. గతంలో కేవలం 100 పడకలు ఉండేవన్నారు. అన్ని రకాల రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉన్నారన్నారు. రోగుల సంఖ్యను బట్టి 150 మంది డాక్టర్లు కావాల్సి ఉండగా కేవలం 72 మంది ఉన్నారన్నారు. 200 మంది నర్సులు కావాల్సి ఉండగా కేవలం 20 మంది మాత్రమే ఉన్నట్లు సూపరింటెండెంట్ తెలిపారు. ఆస్పత్రి నూతన మెడికల్ కళాశాలకు అనుబంధంగా ఉన్నదన్నారు. బోధనాస్పత్రిగా వ్యవహరిస్తుందన్నారు. ఎంఆర్ఐ, సిటీ స్కాన్‌ల కోసం ప్రిన్సిపల్ సెక్రటరీకి ప్రతిపాదనలు కూడా పంపామన్నారు. రోగులు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ట్రిపుల్ ఐటీకి ఐదుగురు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



బనగానపల్లె, జూలై 12, ప్రభాతవార్త: బనగానపల్లె రవ్వలకొండ ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సి.హెచ్.రామలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఆర్‌జేయూకేటీ ప్రకటించిన ఫలితాల్లో మోడల్ స్కూల్ నందు పదవ తరగతి చదివిన వై.మహేష్‌బాబు, కె.హరిణి నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు, టి.రిషి గణేష్, ఎన్.భానుప్రకాష్, ఆర్.లక్ష్మిప్రసన్నలు ఆర్‌కే వ్యాలీ(ఇడుపులపాయ) క్యాంపస్‌కు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను ప్రిన్సిపాల్ రామలక్ష్మి, సిబ్బంది, తల్లిదండ్రులు అభినందించారు.

# ట్రిబుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక...

**– విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు**



ఆదోనిటౌన్, జూలై12, ప్రభాతవార్త; స్థానిక ఆర్‌ఆర్ లేబర్ కాలనీలోని పురపాలక ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం(2023-24)లో పదో తరగతిలో 568 మార్కులు సాధించిన విద్యార్థి జి.హరికృష్ణ, ఆర్‌జీయూకేటీ ట్రిబుల్ ఐటీ ఇడుపులపాయలో ఆరు సంవత్సరాలు (ఇంటర్ ప్లస్ బీటెక్) విద్యనభ్యసించేందుకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం జె.రమేష్‌నాయుడు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పాఠశాల సిబ్బంది విద్యార్థిని అభినందించారు. ఈ ఎంపిక పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందన్నారు. మిగతా విద్యార్థులు హరికృష్ణను ఆదర్శంగా తీసుకొని చక్కగా చదివి భవిష్యత్‌లో మంచి స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్‌నాయుడు, గురురాజ, అబిదాబేగం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు కాపాడి ప్రాణదాతగా నిలిచిన వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యులు



వెల్దుర్తి, జులై12, ప్రభాతవార్త : గుండెపో టుకు సంబంధించిన మందులు (ఎలాగ్జిం) వెల్దుర్తి సిహెచ్‌సిలో అందుబా టులో ఉన్నాయని వెల్దుర్తి సిహెచ్‌సి సివిల్ అసిస్టెంట్ సర్జన్ (జనరల్ మెడిసిన్) డాక్టర్ ఏ.సోమశంకర వరప్రసాద్ అన్నారు. వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలకు గురువారం యల్.కొట్టాల కు చెందిన సి.రవణమ్మ ఛాతీ నొప్పితో బాధపడుతూ వచ్చింది. ఓపి విధుల్లో ఉన్న వైద్యులు డాక్టర్.ఏ.సోమశంకరవర ప్రసాద్ హుటాహుటీన ఆమె దగ్గరకు చేరుకొని ఆమెకు వచ్చిన గుండెపోటును గుర్తించారు. వెనువెంటనే డాక్టర్ ఆ రోగికి ఎలాగ్జిం ఇంజక్షన్ వేసి సకాలంలో వైద్యసేవలు అందించి ఆమె ప్రాణాలు కాపాడారు. సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్.బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆమెకు ఆ వైద్యుడు ఈసిజి చేయించి గుండెపోటు వచ్చినట్లు గుర్తించి మార్కెట్‌లో రూ.40వేల విలువ గల ఇంజక్షన్‌ను వేసి ప్రాణదాతగా నిలిచాడు. గత నెలలో ఇదేవిధంగా అల్లుగుండుకు చెందిన రోగిని సైతం ఈ డాక్టరే ప్రాణాలు కాపాడారు. దీంతో వైద్యుల బృందం, వైద్యసిబ్బంది ఆ డాక్టర్‌ను అభినందించారు. రోగి ప్రాణాలు కాపాడడంతో రోగి కుటుంబసభ్యులు ఆ వైద్యునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మోసానికి పాల్పడిన వారిపై చీటింగ్ కేసు నమోదు



నందవరం, జూలై 12, ప్రభాతవార్త: నమ్మకంగా భూమిని కౌలుకు తీసుకుంటూ భూ మోసాలకు పాల్పడిన సాగర్ విజయరాజు, సుధీర్ కుమార్, జయ ప్రభు అను ముగ్గురు మాచాపురం గ్రామానికి చెందిన వ్యక్తులపై 318(4), 351 ఆర్/డబ్ల్యు, 3(5) బిఎన్‌ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ తిమ్మయ్య తెలిపారు. వివరాలలో కసిరెడ్డి మల్లమ్మ నందవరం గ్రామ సర్వే నం.112ఏలో విస్తీర్ణం 4.12, 113ఏలో విస్తీర్ణం 1.99 మొత్తం విస్తీర్ణం 6.12 ఎకరాలు వ్యవసాయ భూమి గ్రామానికి చెందిన కుర్ణి గార్లదిన్నె మాదన్న గారి నుండి కొనుగోలు చేసి 1949లో మే 4న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నం.753/1949 ఉందన్నారు. కోటప్ప కుమారులైన మోషన్న రత్నంలకు కౌలుకు ఇచ్చారని అది అదునుగా భావించి ఆ కౌలు ఇచ్చిన సమయంలోనే పై వ్యక్తుల కుటుంబ సభ్యులు విభాగ నకిలీ అగ్రిమెంట్ కాగితాలు సృష్టించి రెవిన్యూ రికార్డులను తారుమారు చేసి అడంగల్, ఆర్వోలలో వారు పేరు కొందరు అదికారుల ద్వారా ఎక్కించుకున్నారు. మొదటి ముద్దాయి నకిలీ రికార్డుల ద్వారా 2021 ఫిబ్రవరి 17వ తేదిన డాక్యుమెంట్ నం.1914/2021 ద్వారా మూడు ఎకరాలు భూ అక్రమణకు పాల్పడ్డారు. ఫిర్యాదుదారులు ఎమ్మిగనూరు సివిల్ జడ్జీ కోర్టు నందు సివిల్ కేసు ఫైల్ ఓఎస్ నం.249/2022 ఈకేసులో 1 ఏ నంబరు 557/2022 ఇంజక్షన్ అర్డర్ ఉందన్నారు. ముద్దాయిలపై మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని కసిరెడ్డి నరసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నకిలీ పత్రాల ద్వారా భూ అక్రమ మోసాలకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



దేవనకొండ, జూలై 12, ప్రభాతవార్త : తమ చుట్టూ ఉన్న పరిసరాలను ప్రతిఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకుందామని వైద్యాధికారి కళ్యాణ్ అన్నారు. శుక్రవారం దేవనకొండ ఎస్‌సి కాలనీలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌సి కాలనీలో చాలా చోట్ల కాలువల్లో పూడిక పోవడం వలన రోడ్డు మీదనే నీరు ప్రవహించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వైద్య సిబ్బంది దృష్టికి తీసుకురావడంతో వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది కాలువలను పూడిక తీసి స్ప్రేయింగ్ చేయాలని పంచాయతీ సిబ్బందిని కోరారు. అలాగే లార్వా ఉన్న గ్రామాలలో ఆశాలు వెంటనే లార్వాను లేకుండ చేయాలని వైద్యాధికారి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా, రంగస్వామి, జయలక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు పాల్గొన్నారు.

# బేసిక్ లైఫ్ సపోర్ట్ వర్కుషాపు పారామెడికల్ విద్యార్థులతో అవగాహన



కర్నూలు హాస్పిటల్, జూలై 12, ప్రభాతవార్త :కర్నూలు హార్ట్ ఫౌండేషన్‌లో బేసిక్ లైఫ్ సపోర్టు వర్క్‌షాపు పారామెడికల్ విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కర్నూలు మెడికల్‌కళాశాల విద్యార్థులు, ఈసిజీ, కార్డియాలజీ, కాథల్యాబ్, అనస్తిసియా టెక్నిషిన్లతో శిక్షణ కార్యక్రమం ద్వారా రోగులకు ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు అడ్వాన్స్ లైఫ్ సేవింగ్ ప్రొసీజర్ చాల ముఖ్యమైనదని ఇది ప్రతిఒక్కరు బాధ్యతగా నిర్వహించాలన్నారు. రోగి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు వారికి ఏవిధంగా కాపాడాలి అనే దానిపైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఆశోక్ 90 వేల మంది డాక్టర్స్ మరియు టెక్నిషియన్లను ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమానికిముఖ్య అతిథిగా విచ్చేసిన డా.ఆశోక్ గత 25 సంవత్సరాల నుంచి బేసిక్ లైఫ్ సపోర్టు ద్వారా ఎంతో మంది విద్యార్థులకు అవగాహనకల్పంచారు. వైద్య విద్యార్థులు హార్ట్ ఫౌండేషన్‌లో 50 మంది వైద్య విద్యార్థులతో కార్డియాలజీ, అనస్తిసియా టెక్నీషియన్స్ మరియు స్టాఫ్ నర్సులకు హార్ట్ ఫౌండేషన్‌లో అడ్వాన్స్ బేసిక్ లైఫ్ సపోర్టు సర్టిఫికెట్ అందజేశారన్నారు. కార్యక్రమంలో డా.వై ఆశోక్ ఎండి సీనియర్ అనస్థిషియాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.శ్రీలత, వైద్య విద్యార్థులు, గుండె వైద్య నిపుణులు హార్ట్‌ఫౌండేషన్ కార్యదర్శి డా.పి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి



నంద్యాల విద్య, జూలై 12, ప్రభాతవార్త: ప్రతి వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని, ఇంటి వద్ద ఉన్నపిల్లలను, కుటుంబ సభ్యులను గుర్తించుకొని వాహనాలు నడపాలని రాష్ట్ర రవాణా సంస్థ మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కళాశాల అధిపతి డా.జి.రామకృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా టూవీలర్ వాహనదారులకు ఎక్కువగా ప్రాణనష్టం జరుగుతుందన్నారు. ప్రయాణంలో ప్రమాదాలు జరగకుండా హెల్మెట్ కొంతమేర సాయం చేస్తుందన్నారు. టూవీలర్‌పై ఇద్దరికంటే ఎక్కువ ప్రయాణం చేయరాదన్నారు. టూవీలర్‌లో ముందు కూర్చున్నవారే కాకుండా వెనుక కూర్చున్నవారు కూడ ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్‌చేసేటప్పుడు ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. యుక్తవయసులో విద్యార్థులు సినిమా హీరోలను రోల్ మోడల్‌గా తీసుకొని విడియోరీల్స్ చేస్తు ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని ఇది మంచి పద్దతి కాదన్నారు. విద్యార్థులందరి చేత హెల్మెట్ ప్రాధాన్యత తెలియజేస్తు ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్బయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# త్రిపుల్ ఐఐఐటిలో ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల



నంద్యాల విద్య, జూలై 12, ప్రభాతవార్త: రాష్ట్రంలోని నాలుగు త్రిపుల్ ఐఐఐటిల్లో ఎంపికైన విద్యార్థుల జాబితాను రాజీవ్‌గాంధీ టెక్నాలజీ యూనివర్శిటి అధికారులు విడుదల చేశారు. ఈఏడాది త్రిపుల్ ఐఐఐటి ప్రవేశాల్లో బాలికలదే పైచేయిగా ఉంది. వీరిలో67.15 శాతం ఎంపికయ్యారు. నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం, ఇడుపులపాయ త్రిపుల్ ఐఐఐటిల్లో 4,400 సీట్ల భర్తీకి అడ్మిషన్ల కోసం అన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరించారు. 53,863మంది విద్యార్థులు అన్‌లైన్‌లో విద్యార్థులు నమోదు చేసుకోవడం విశేషం. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడ అధిక స్థాయిలో విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవడం విశేషం. త్రిపుల్ ఐఐఐటి పాఠశాలల్లో విద్యాభ్యాసం కోసం 93 శాతం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక కాగ, 7 శాతం మంది ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా విద్యార్థులు 498 సీట్లు సాధించారు. విజయనగరం జిల్లా విద్యార్థులు 286 సీట్లుసాధించారు. ఈనెల 22 నుంచి 27 వరకు ఎంపికైన విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తారు. ఆగష్టు నెలలో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను ఆర్జీయూకేటి వెబ్‌సైట్‌లో పెట్టామని కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులకు కాల్ లెటర్స్, మెసేజ్‌లు పంపనున్నట్లు యూనివర్శిటి అధికారులు పేర్కొన్నారు.

# వక్ఫ్‌భూముల కౌలుకు బహిరంగ వేలం పాట



కర్నూలువిద్య, జూలై 12, ప్రభాతవార్త: కర్నూలు జిల్లా ఆధోని మండలం చిన్నహరివరం గ్రామపరిధి లోని 36 ఎకరాల వక్ఫ్‌భూములు కౌలుకు శుక్రవారం కర్నూలు మౌర్య ఇన్ వద్దగల వక్ఫ్‌బోర్డు కార్యాలయంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. వర్కుఇన్స్‌స్పెక్టర్ సయ్యద్ సోహేల్ బాష సమక్షంలో వేలం పాట జరిగింది. ఈవేలం పాటలో మొత్తం ఆరుగురు సభ్యులు పాల్గొన్నారు. ఆధోని చెందిన నాగరాజు మహమ్మద్ అలి, చిన్నగోనెహల్ గోపాల్‌రెడ్డి, షేకన్న, వుశేని, నిజాముద్దీన్‌లు పాల్గొన్నారు. 6 మంది మధ్య నడిచిన వేలం పాట చివరికి అత్యధికంగా రూ.4.65 లక్షల వద్ద నిజాముద్దీన్ అనే పాటదారులు వక్ఫ్‌భూముల కౌలును దక్కించుకున్నారు. పాటదారుడు వేలంపాడిన మొత్తం డబ్బును వక్ఫ్‌బోర్డుకు చెల్లించి పొలంలో దిగాల్సి ఉంటుందని తెలిపారు. పాటపాడిన పాటదారుడు కట్టుబడి ఉండినగదు చెల్లించాలని అలా కాని పక్షంలో బోర్డు పరిధిలో చర్యలుంటాయని పేర్కొన్నారు. చిన్నహరివనం గ్రామ పరిధిలో సర్వేనం.165 ఏబిసి పైకి 36 ఎకరాల వక్ఫ్‌భూమి కౌలుకు సంబంధించి వేలం పాట ద్వారా వచ్చిన డబ్బు వక్ఫ్ ఖాతాలో జమచేస్తామని ఇన్స్‌స్పెక్టర్ తెలిపారు.

# లక్ష్యాన్ని చేరుకునేందుకు రైతుల్లో అవగాహన పెంచండి - అంబుడ్స్‌పర్సన్ సురేంద్ర కుమార్



బేతంచెర్ల, జూలై 12, ప్రభాతవార్త: జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకునేందుకు రైతుల్లో మరింత అవగాహన పెంచి పండ్ల తోటల పెంపకాన్ని అధికంగా సాగు చేసేలా చూడాలని ఉపాధిహామీ అంబుడ్స్‌పర్సన్ సురేంద్ర కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు ఉపాధిహామీ పథకానికి సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆర్‌ఎస్ రంగాపురం పరిధిలో ఉపాధిహామీ పథకం కింద నాటిన పండ్ల మొక్కలను పరిశీలించడం జరిగింది. పండ్ల తోటల పెంపకం అధికంగా సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలని ఆయన కోరారు. ప్రభుత్వం మొక్కల పెంపకం కోసం ఇస్తున్న రాయతీ వివరాలను తెలియజేయాలని ఆయన కోరారు. వారితోపాటు ఏపీవో శేషన్న, రైతులు ఉన్నారు.

# ఉర్దూ,కన్నడ మీడియం కొనసాగిస్తాం..!



హొళగుంద, జూలై 12, ప్రభాతవార్త : హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిబిఎస్‌ఈ విధానం రావడంతో గత రెండేళ్ల నుండి కన్నడ, ఉర్దూ మీడియం విద్యార్థులు పరీక్షలు రాయలేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఎంపిపి తనయుడు ఈసా, కన్నారావు, హీరో షోరూం ఇర్ఫాన్, హమీద్, షాలీ షబ్బీర్‌లు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ హొళగుందలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కన్నడ, ఉర్దూ మీడియంలు కొనసాగాలని రాష్ట్ర, జిల్లా విద్యాధికారులకు ఉత్తర్వులు జారీ చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. గత రెండేళ్లుగా విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రుల పోరాటం వలనే తిరిగి కన్నడ, ఉర్దూ మీడియంలు సాధించామని తెలిపారు. కావున ఉర్దూ, కన్నడ మీడియంలు చదివే విద్యార్థులు ఎవ్వరు అధైర్య పడొద్దని పాత పద్ధతిలోనే విద్యాభోదన లభిస్తుందన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి తమ ఊరి పేరు, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని సూచించారు. అనంతరం పాఠశాల హెడ్‌మాస్టర్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అందరు కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ నజీర్ అహ్మద్ అన్నారు. పిల్లలకు ఇంట్లో మొబైల్‌లో గేమ్స్ ఆడనివ్వకుండ పుస్తకాలు చదివిస్తే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, వార్డుమెంబర్లు అబ్దుల్ రహిమాన్, సుభాన్, అల్లాబక్షి తదితరులు పాల్గొన్నారు.

# హంతకులను కఠినంగా శిక్షించాలి



ఆస్పరి, జూలై 12, ప్రభాతవార్త : ముచ్చుమర్రిలో తొమ్మిదేళ్ల బాలికపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన ముగ్గురు హంతకులను కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్ఐ మండల కార్యదర్శి మసాల రవి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎస్‌ఎఫ్ఐ ఆద్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల నుండి విద్యార్థులతో ర్యాలీగా వచ్చి స్థానిక బస్టాండ్ దగ్గర రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లాల గ్రామంలో మైనర్ బాలికపై ముగ్గురు మైనర్ బాలురు గ్యాంగ్ రేప్ చేసిన విషయం బయట పడుతుందనే భయంతో దుండగులు బాలికను కాల్వలోకి తోసేశారన్నారు. ఆదివారం స్నేహితులతో ఆడుకునేందుకు పార్కుకు వెళ్లిన చిన్నారి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. వాసంతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు జాగిలాలు, డ్రోన్ కెమెరాలతో పోలీసుల వెతుకులాట ప్రారంభించారన్నారు. ముగ్గురు బాలురు తీసుకెళ్లినట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నింధితులు నిజం ఒప్పుకున్నారన్నారు. బాలికను అత్యాచారం చేసి ముచ్చుమర్రి పంప్‌హౌస్ సమీపంలో పడేసినట్టు నింధితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. నింధితులను వెంటనే శిక్షించకుండ ఉపేక్షించినట్లయితే రాష్ట్రస్థాయిలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ మండల నాయకులు రవి, తరుణ్, చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు వైసిపి ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కీలక సమావేశం



పెద్దకడుబూరు, జూలై 12, ప్రభాతవార్త : నేడు శనివారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక రామలింగేశ్వర దేవాలయం నందు వైసిపి ముఖ్య నాయకులు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులతో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సమావేశం అవుతున్నట్లు వైసిపి జిల్లా కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ రవిచంద్రరెడ్డిలు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలో ఆయా గ్రామాల్లో ఉన్న వైసిపి ముఖ్య నాయకులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ ఇంచార్జులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరు కావాలని వారు కోరారు. వరుసగా నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా మండల స్థాయి పార్టీ సమావేశానికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి హాజరవుతున్నారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు ఏమి చెప్పబోతున్నారని ఉత్కంఠ నెలకొంది. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పార్టీ మారుతారని బిజెపిలోకి వెళ్తారని..లేదు లేదు..టిడిపిలోకి వెళ్తారని విస్తృతంగా ప్రచారం జరుగుతుండడంతో ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీ మారవలసి వస్తే కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలు తెలుసుకుంటారా..లేక వైసిపిలోనే కొనసాగితే బలమైన ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారా అన్న సంకేతాలు వినపడుతున్నాయి. ఎమ్మెల్యే నిర్ణయంపై వైసిపి కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. ఎమ్మెల్యేతో పాటు ఈ సమావేశానికి యువనేత ప్రదీప్‌రెడ్డి కూడా హాజరువుతుండడంతో మండలంలో వివిధ గ్రామాల నుండి వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది.

# ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

ఎమ్మిగనూరు, జూలై 12, ప్రభాతవార్త : అర్బన్ హెల్త్ సెంటర్‌లలో పనిచేస్తూ ఉద్యోగాలు కోల్పోయిన వారికి తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని యుపిహెచ్‌సి సిబ్బంది విజయమ్మ, రాధిక, దాదాబీ, అనంత్, సత్యమ్మలు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డిని కోరారు. ఈ మేరకు వారు ఎమ్మెల్యే బివిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యుపిహెచ్‌సిలలో 1579మంది ల్యాబ్ టెక్నీషియన్లు, డేటాఎంట్రీ ఆపరేటర్లు, ఏఎన్‌ఎంలు, హౌస్ కీపింగ్ ఉద్యోగులు పని చేయడం జరిగిందన్నారు. కోవిడ్‌సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించడం జరిగిందని అయితే టిడిపి ప్రభుత్వంలో నియమించారనే నెపంతో 2021లో తొలగించారని వివరించారు. ఉపాధి లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. మా స్థితిని పరిశీలించి తిరిగి మాకు ఉద్యోగ అవకాశాలు ఇచ్చేవిధంగా ప్రభుత్వంతో మాట్లాడాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఈరన్న పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు కోసం పార్టీలో విభేదాలు

మద్దికెర, జూలై 12, ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు కోసం తెలుగు తమ్ముళ్లు వర్గాలుగా ఏర్పడి మా వర్గానికి ఇవ్వాలంటే మా వర్గానికి ఇవ్వాలని నియోజకవర్గ ఎమ్మెల్యేను గత పదిరోజులు నుండి ఒత్తిడి చేయడం జరుగుతుంది. నేను మాజీ మండల ప్రజాప్రతినిధిని నేను చెప్పిన వారికి ఆ పోస్టు కేటాయించాలని ఆ ప్రజాప్రతినిధి అనడంతో తెలుగు తమ్ముళ్ల వర్గాలుగా వేరుపడి అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మద్దికెర, ఎడవలి, అగ్రహారం, బసినేపల్లిలో విధులు నిర్వహిస్తున్న వారు గతంలో వైసిపి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారని కావున వీరిని తొలగించి పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆ పోస్టు కేటాయించాలని తెలుగు తమ్ముళ్లు పార్టీ అధిష్టానంపై ఒత్తిడి చేస్తున్నారు.

# బాలికల సంరక్షణ అందరి బాధ్యత..

**:-కస్తూరిబా పాఠశాలలో బేటి బచావో..బేటి పడావో..**



కోసిగి, జూలై 12, ప్రభాతవార్త : బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కాత్యాయిని, విజయకుమారిలు అన్నారు..శుక్రవారం స్థానికకస్తూరీబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాబానా ఆజ్మీనా ఆధ్వర్యంలో 'బేటి బచావో..బేటి పడావో' కార్యక్రమం కింద కిశోర బాలికల ఆరోగ్య సంరక్షణపై, మహిళా శక్తిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈసందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు లింగ వివక్ష లేకుండా ఆడపిల్లలను కాపాడి వారికి ఉన్నత చదువులుచదివించాలన్నారు..ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంకల్ప వంద రోజుల అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేసేవిధంగా కృషి చేయాలన్నారు.. కాగా కిశోర బాలికలు రుతుక్రమం సమయంలో బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సి ఉందని, ముఖ్యంగా నాప్‌కిన్‌లు ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకోవాలని సూచించారు..ఏదైన ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడుఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్‌ల సహాయ సహకారాలు తీసుకోవాలని తెలియజేసారు..ఇక కిశోర బాలికల ఆరోగ్యం, పునరుత్పత్తి, పోషకాహార లోపాలు, పరిశుభ్రత, బాలిక చట్టాలపై అవగాహన కలిగి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, ఇందు కోసం ప్రతి ఆడబిడ్డ ముందుకు రావాలని పిలుపునిచ్చారు..చదువుకుంటున్న ఆడపిల్లలకు చిన్నతనంలోనే వివాహాలు చేసివారి బాల్యానికి సంకెళ్లు వేసేందుకు సిద్దపడుతున్న తల్లిదండ్రులను వారించి ఎదురించి చదువుకునేందుకు ప్రతి బాలిక చైతన్యంకలిగి ఉండాలన్నారు..అనంతరం 13వ అంగన్‌వాడీ కేంద్రం ఆవరణంలో మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు..ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, అంగన్‌వాడీ టీచర్లు హెప్సిబా, వరలక్ష్మి, జ్యోతి, నాగలక్షి , దేవి, భీమలింగమ్మ, లత, మణి, శశిరేఖ, యు.పద్మ, నాగవేణి, గట్టు పద్మ, నాగరత్న, రాములమ్మ, కస్తూరీబాగాంధీ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కరు విగ్రహానికి డా. రామిరెడ్డి రూ।.20లక్షలు విరాలం

కోవెలకుంట్ల , జూలై 12, ప్రభాతవార్త : రేనాటి గడ్డగా పేరొందిన కోవెలకుంట్లలో అంబేద్కరు విగ్రహము ఏర్పాటు చేయాని ఎంతో కాలం నుండి నాయకులు, ప్రజా సంఘాలు కుల సంఘాలు కలలు కన్నాయి.కాని అది సాద్యము కాలేదు. ఎట్టకేలకు విగ్రహము ఏర్పాటుకు డాక్టరు రామిరెడ్డి ముందుకు రావడముతో విగ్రహము ఏర్పాటుకు మ్మార్గం సుగుమం అయింది.కోవెలకుంట్ల పట్టణంలోని జమ్మలమడగు రోడ్డు వద్ద అంబేద్కరు విగ్రహము ఏర్పాటు చేయాలని చాలా కాలం నుండి శ్రమించారు. కాని పలితము దక్కలేదు. అయితే డాక్టరు రామిరెడ్డి రూపములో కళ నెరవేరబోతుంది. అయన రూ 1.20లక్షలు అర్థిక సహాయం చేయడముతోపాటు తెనాలి నుండి అంబేద్కరు విగ్రహానికూడా తెపిచ్చారు.త్వరలోనే విగ్రహము జమ్మలమడగు మలుపు వద్ద ప్రతిష్టించనున్నారు. పేదలకు సహాయం చేపి ఎంతో మంది అడదపడుచలకు అన్నగా తండ్రిగా పసుపుకుంకుమ రూపముతో రూ 5000అందించిన డాక్టరు రామిరెడ్డి అంబేద్కరు విగ్రహాన్ని కూడా తనే సొంత డబ్బులు ఖర్చు చేసి తెప్పించడము అయనను అందరు హర్షిస్తున్నారు.

# సిఎంఏ ఫౌండేషన్ ఫలితాలలో సత్తా చాటిన మాస్టర్ మైండ్స్ విద్యార్థులు

కర్నూలు విద్య, జూలై 12, ప్రభాతవార్త: ది ఇన్‌స్టిట్యూట్ అఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ అఫ్ ఇండియా వారు ప్రకటించిన సిఎంఏ ఫౌండేషన్ ఫలితాలలో ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్ మైండ్స్ విద్యార్థులు 28 మందికి గాను 25 మంది ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారని బ్రాంచి అడ్మిన్ ప్రిన్సిపాల్ టి శ్రీనివాసులు, బ్రాంచి అకాడమిక్ ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాసమూర్తి తెలిపారు. సిఎంఏ ఫౌండేషన్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన టాప్ 5 మంది విద్యార్థుల వివరాలు తిరివీధి త్రిపుర తన్మయి 340 మార్కులు సాధించారు. పేరుమాళ్ళ వివేక్ హర్షన్328 మార్కులు సాధించారు. అవులపాటి హిమప్రియ 312 మార్కులు, పట్నం కాన్షీరాం 308 మార్కులు, కె వినయ్ బాలాజీ 298 మార్కులు సాధించారు. మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థ అత్యున్నత బోధన విధానం, క్రమశిక్షణే విద్యార్థిని విద్యార్థుల విజయానికి కారణమని బ్రాంచి ప్రిన్సిపాల్స్ తెలిపారు. ఈవిజయం ద్వారా మాస్టర్ మైండ్స్ మరే ఇతర విద్యాసంస్థలకు అందనంత ఎత్తుకు ఎదిగినట్లుగా భావిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఇరువురు ప్రిన్సిపాల్స్ అభినందించారు.

# ఊరిస్తున్న కారుమబ్బులు - అరకొరగా కరిసిన మొలకెత్తని విత్తనాలు



**నంద్యాల, జూలై 12,ప్రభాతవార్తప్రతినిధి :** ఖరీప్ సీజన్ అరంభమైన 40 రోజులు దాటిన కూడా సాగు ముందుకు సాగడము లేదు. అరకొరగా కురిసిన వానలకు రైతులు విత్తనాలు వేస్తే తిరిగ ఊరిపించడము తప్ప కురిసిన దాఖనాలు లేక పోవడముతో హూమిలో పోసిన విత్తనాలు భూమికే పరిమితము అయ్యా కొన్ని చోట్ల తేలిక పాటి చినుకులు రాలిన కూడాపొయ్యి మీద ఉన్న పెన్నెంలాగా పడ్డ చినుకు కుడా అవిరి అవుతుంది. వరుణుడు పూర్తిగా అవక వేయచడముతో సాగు పూర్తిగా వెనక బడింది. 20 రోజులుగా కురువని వానలు 10వేల హెక్టార్లతో విత్తనాలు మొలకెత్తలేదు. అకాశము నిత్యము మేఘావృతముగా అవుతుంది కాని చినుకు మాత్రమే రాలడము లేదు. దాదాపు 25 రోజుల నుండి వానలు లేక పోవడముతో ఖరీప్‌లో వేసిన విత్తనాలు మొలకెత్తక భూమిలో ఎండి పోతున్నాయి. చోట్ల మొలకెత్తిన కూడా వర్షాలు అనుకూలించక పోవడముతో ఎండుదశకు చేరుతున్నాయి.జూన్ మొత్తం పక్షం వరకు రుతుపవనాలు చురుగా సాగాయి. నెల సాదారణ వర్షపాతము 77.2 ఉండగా 140మిమీ నమోదు అయచింది. అపుడు కురిసిన వర్షాలకు మెట్ట భూముల్లో రైతులు విత్తనాలు వేసుకునాక్నరు. ఖరీప్ సాదారణ సాగు 4.19 లక్షలు హెక్టార్లు ఉండగాఈ ఈ నెల 1వ తేది నాటికి 36626 హెక్టార్లల్లో విత్తనాలు వేశారు. మొకలు వచ్చిన్నప్పటి నుండి చినుకు జూడ లేక పోవడముతో రైతులు అందోళన చెందతున్నారు. చాలా చోట్ల భూమిలో పోపిన విత్తనాలు అపలు మొలకెత్తలేదు.అంతతం మాత్రము తేమలో వేసిన కంది, అముదము మినము పత్తి మొక్కజొన్న మొలకెత్తలేదు. జూలై నెలలో వారం రెండు వారాలు గడిచిన అక్కడక్కడ జులులు మినమా పంటలు కోలుకునేందుకు విత్తనాలు మొలకెత్తేందుకు దోహదపడలేదు.జూలైలో సాదారణ వర్షపాతము 90.7మిమీ ఉండగా మొదటివారములో 6.9మిమీ మాత్రమే నమోదు అయింది. ఇప్టపి వరకు విత్తనం వేసిన 10వేలహెక్టార్లలో మొలక రాలేదు. మొలకెత్తిన మొక్కలు కూడ ఉండ ఇగాలులకు కొట్టుకుని పోతున్నాయి.వర్షాలు లేక పోవడముతో ఖరీప్ సాగు ముందుకు సాగలేదు. వర్షాలు అశాజనకంగా పడితే తప్ప ఖరీప్ గెట్టక్కదు.అయితే వాతావరణ పరిస్థితును బట్టి చేస్తే ఈ నెలలో వర్షాలు అంతంత మాత్రమేనన్న అబిప్రాయాన్ని వంగతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మరో వారం రోజుల్లో వర్షాలు లేక పోతే వేసిన పంటలు దెబ్బతినడము కాయమని రైతులు అంటున్నారు.

## రాష్ట్రంలో చిన్నపిల్లలకు రక్షణ కరువైంది



**ఆదోని,జూలై 12,ప్రభాతవార్త :** రాష్ట్రంలో చిన్నపిల్లలకు రక్షణ కరువైందని దీంతో ఘోరాలు జరుగుతున్నాయని ఆదోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్‌దోకా ఆందోళన వ్యక్తం చేశారు. మొన్న నంద్యాల జిల్లాలో జరిగిన సంఘటన చూస్తుంటే నేటి బాలలే రేపటి పౌరులు అనేది సమాజం మరిచిపోతున్నట్లు కనిపిస్తుందన్నారు. వివక్ష,చిన్న,పెద్ద తారతమ్యం,జీవన విధానంలో మార్పులు పౌరుల భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుందన్నారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రి గ్రామంలో జరిగిన విషాదం మానవ సమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సిన ఘోరమన్నారు. నేరస్తులు ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేయడం దారుణమన్నారు. నేరుస్తులు కూడా మైనర్ బాలలు కావడం ఒకింత విస్మయానికి గురి చేసిందన్నారు. అసలు లోపం తల్లిదండ్రులదా లేక సమాజ తీరుదా అని ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏదిఏమైనా ఈ సంఘటన యావత్ సమాజం ముక్తకంఠంతో ఖండిస్తోందన్నారు. అలాగే దోషులను కఠినంగా శిక్షించాల్సిందేనన్నారు. ఇప్పటికీ బాలిక దేహం లభించకపోవడంతో తల్లిదండ్రుల శోకం వర్ణణాతీతమన్నారు. వారి క్షోభ మాటల్లో చెప్పలేమన్నారు. ఆ భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఘటనపై విచారించి నింధితులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. పాఠశాలలో సత్ప్రవర్తన భోదన వారానికి ఒక గంట సమయం కేటాయిస్తే పిల్లలలో క్రమశిక్షణ భావం మెరుగు పడుతుందని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ అధ్యక్షుడు సాయినాథ్,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్,శ్రీనిత్,ఆదోని మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి,రామన్న యాదవ్,హనుమంతు,ఎజాజ్‌భాషా,నిసార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం, కందిపప్పు విక్రయకేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, జూలై 12, ప్రభాతవార్త :** పట్టణంలోని సంతమార్కెట్ ప్రాంతంలో శుక్రవారం నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గిత్తా జయసూర్య మాట్లాడుతూ బియ్యం, కందిపప్పు బహిరంగ మార్కెట్‌లో ప్రజలకు సరసమైన ధరల్లో విక్రయించేందుకు నంద్యాల పౌరసరఫరాల శాఖ, నందికొట్కూరు రైస్‌మిల్లర్స్, కిరాణా మర్చంట్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఈ విక్రయ కేంద్రం ఏర్పాటు చేశారన్నారు. ఈ కేంద్రంలో సోనా మసూరి బియ్యం కిలో రూ.48లు, కందిపప్పు కిలో రూ.160ల చొప్పున విక్రయిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, గిరీశ్వరరెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం కబ్జా? జేసి అగ్రహము



**నంద్యాల,జూలై 12,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాలలో దిక్కుమొక్కులేని స్థలాలు,పోరంబోకు, అలాగే పంచాయితీలతో దౌర్జన్యాం అక్రమించే స్థలాలే కాదు ఏకంగా ప్రభుత్వం స్థలానే కబ్జా చేయడముతో జేసి అగ్రహము వ్యక్తం చేసిన సంఘటన గురువారము చోటు చేసుకుంది. వివరాలోకి వెల్లితే నంద్యాల పట్టణంలో రైతు బజారు పక్కన ఉన్న స్థంలో ఉన్న కాంపౌండు వాల్నుఉ తొలగించడంతో మున్సుపల్ కమీషనరుపై జేసి అగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత ్వం స్థలం కబ్జా అవుతుంటే మున్సుపల అదికారులు ఏమి చేస్తున్నారు ఎవరు అ పార్కు గోడ పడగొట్టింది? తెలుసుకోవాలని కమీషనరు అదేశాలు జారీ చేశారు. దీనితో కమీషనరు పొంతన లేని సమాదానము ఇచ్చనట్లు సమాచారము. కోర్టులో మవివాదములో ఉంటే పార్కు స్థంలోకి ఎవరు అనుమతి ఇచ్చారు స్టేటస్కోఅంటే యాదాతతదంగా ఉండాలి వెంటనే అ స్థలాన్ని ఖాళీ చేయించండి అంటు జేసి అగ్రహము వ్యక్తం చేశారు.

## వర్షం కోసం పూజలు

**కొత్తపల్లి, జూలై 12, ప్రభాతవార్తః** మండల పరిధిలోని నాగంపల్లి గ్రామస్థులు శుక్రవారం వర్షం కోసం పూజలు నిర్వహించారు. గ్రామంలో గతంలో కురిసిన వర్షంకు రైతులు మొక్కజొన్న, పత్తి తదితర పంటలు సాగుచేశారు. పంటలు సాగుచేసినప్పటి నుంచి సరైన వర్షం కురువకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామస్థులంతా కలిసి వర్షం కోసం గ్రామ దేవతలు సుంకులమ్మ, పెద్దమ్మ, గంగమ్మ, లింగస్వామి అందరికి పూజలు చేయడం రైతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో జిల్లా నాగసుబ ్రయ్య అనే వ్యక్తి వర్షాలు పడడం కోసం వెయ్యినొక్కటి టెంకాయలు సమర్పించారు. గ్రామపెద్దలు హరికృష్ణారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, గ్రామ ప్రజలు, మహిళల పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోండి



**కోడుమూరు,జులై 12, ప్రభాతవార్త ః** ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోడుమూరు వైకాపా నాయకులు సంద్య విక్రమ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన కోడుమూరులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ పాలనలో ప్రజా పాలన ఆటకెక్కిందని,రాష్ట్రంలో టీడీపీ అధికారం వస్తేనే పాలన గాడిలోకి తేస్తామని ఎన్నికల్లో ఆ పార్టీ టీడీపీ నేతలు చేసిన హామీలను త్వరలో ప్రజలకు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికార పార్టీ నేతలకు సూచించారు. జగనన్న ప్రభుత్వం పాలన అంతా అప్పుల పాలు చేసి రాష్ట్రాని దివాల తీయించారనే విషయాలపై ఎన్నికల్లో వైకాపా పార్టీపై ప్రజలకు దు ష్ప్రచరాలు చేసి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ప్రజలకిచ్చిన సూపర్ సిక్స్ పథకాలకు ఇంకా అమలుకు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వ పథకాల వైపల్యాల పేరుతో తెలుగుదేశం ప్రభుత్వం పథకాల అమలుకు చర్యలు తీసుకోకుండా కాలపయాపన చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం వచ్చి నెల రోజులైన ఇంత వరకు ఉచిత బస్సు,తల్లీకి వందనం,బిసిలకు ఇస్తామన్న ఫించన్ల మాటే వూసెత్తడం లేదన్నారు. ప్రస్తుత అధికార పార్టీ నేతలు వైకాపా నేతలపై అక్రమ కేసులను పెట్టేందుకు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైన రాజకీయ కక్షలు మనుకొని ఎన్నికల సమయంలో ప్రజలక్చిన హామీలను త్వరగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని హితవుపలికారు.

## వైభవంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ



**శ్రీశైలంప్రాజెక్టు,జూలై12,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం శుక్రవారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిసూ ్త అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## చిన్నారిని అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి:- వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి

**ఆలూరు,జూలై 12,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో ఈ నెల 7వ తేదీన ఆదివారం చిన్నారి వాల్మీకి వసంతని అత్యాచారం చేసి హత్య చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆడుకోవడానికి బయటకు వెళ్లిన ఐదో తరగతి చదువుతున్న వసంతి అనే తొమ్మిదేళ్ల చిన్నారిని అదే గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తీసుకెళ్లి అత్యాచారం చేశారని ఈ విషయం పాప తల్లిదండ్రులకు చెబుతుందనే భయంతో వసంతిని హత్య చేసి పక్కనే ఉన్న కాలువలో వేయడం అమానుషమన్నారు. ఇంతటి దుర్మార్గానికి పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్ర హోంమంత్రి భాదిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10లక్షల ఆర్థిక సహాయం,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తిరిగి జరగకుండ రాష్ట్రం మొత్తం నిర్ఘాంతమైపోయేలా ఎన్‌కౌంటర్ చేసి వసంతి ఆత్మ శాంతింపచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు గడవకముందే రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడి తప్పాయని ఆయన విమర్శించారు.

## అమ్మాయిని అత్యాచారం చేసి హత్యచేయడం దారుణం - ఏపి మహిళా కమీషన్ సభ్యురాలు



**పగిడ్యాల, జూలై 12, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ఎల్లాల గ్రామంలో వాసంతి అనే 9సంవత్సరాల అమ్మాయిపై అత్యాచారం చేసి హత్యచేయడం దారుణమనీ ఏపి మహిళా కమీషన్ సభ్యురాలు రుతియాబేగం ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై అత్యాచారాలు జరగడం దుర్మాగ్గమైన చర్యఅన్నారు. మాజీ ఎంఎల్‌ఏ, ఎంపి స్వగ్రామంలో ఇంతటి ధారుణమైన సంఘటన జరగడం విడ్డూరమన్నారు. శుక్రవారం వాసంతి తల్లి సూజాను కలిసి ఓదార్చి భయపడవద్దనీ బరోసా ఇచ్చారు. మహిళా కమీషన్ ముందు సుజాత కన్నీరుమున్నీరు కావడంతో మహిళా కమీషన్ కన్నీరు పెట్టుకున్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నారనీ అడిగి తెలుసు కున్నారు. సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి దుండగులకు శిక్షపడేవిధంగా చేస్తామన్నారు. ఇద్దరు పిల్లలు ఉన్నారు వారిని బాగా చూసుకోవాలన్నారు. మీకు అండగా వుంటామన్నారు. ఏసిడిపిఓ మంగవల్లి, సూఫర్‌వైజర్ శేషమ్మ, ఆశీర్వాదమ్మలను వాసంతి ఇంటికి వెళ్లి వారికి ధైర్యంగా వుండేవిధంగా వారికి అండగాఉండాలనీ ఆదేశించారు. అనంతరం పోలీసు స్టేషన్‌కు వెళ్లి వాసంతి కేసువివరాలు ఎస్ఐ జయశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు.

## నేడు ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి రాక

**బేతంచెర్ల, జూలై 12, ప్రభాతవార్త:** డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి శనివారం బేతంచెర్లకు రానున్నట్లు టీడీపీ నాయకులు శుక్రవారం తెలిపారు. ఉదయాన్నే ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం బేతంచెర్ల చేరుకుని ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నందు ఆర్యవైశ్యులతో ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే టీడీపీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రతి రైతు మట్టి పరీక్షలు చేయించుకోవాలి



**బేతంచెర్ల, జూలై 12, ప్రభాతవార్త:** పంటలను సాగు చేసే ముందు ప్రతి రైతు మట్టి పరీక్షలను చేయించుకుని తగిన విధంగా సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల అధిక దిగుబడి వస్తుందని దీనిని ప్రతి రైతు తప్పక పాటించాలని మండల వ్యవసాయాధికారి కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొలుములపల్లె గ్రామంలో భూసార పరీక్షలు నిర్వహించడం జరిగింది. రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకోదలచినవారు ఆయా గ్రామాల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్లను సంప్రదించాలని ఆయన సూచించారు. భూసార పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల భూమిలోని పోషకాల వివరాలు తెలియవస్తాయని వాటిలో లోపించిన పోషకాలను ఎరువుల ద్వారా ఇతర సస్యరక్షణ చర్యల ద్వారా సమకూర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇలా చేసుకోవడం వల్ల అధిక దిగుబడి రావడంతోపాటు నాణ్యమైన పంటను రాబట్టుకోవచ్చని సూచించారు. అలాగే మంచి లాభాలను పొందవచ్చని సూచించారు. ఎరువులకు, ఇతర క్రిమిసంహారక మందుల పెట్టుబడులు తగ్గేందుకు అవకాశం ఉంటుందన్న విషయాన్ని రైతులు గుర్తించాలని ఆయన కోరారు. ఆయనతోపాటు వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

## బేతంచెర్ల మోడల్ స్కూల్ నుండి నలుగురికి ట్రిపుల్ ఐటీ







**బేతంచెర్ల, జూలై 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోరుమానుకొండ వద్ద గల ఏపీ మోడల్ స్కూల్ నుండి నలుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మరియదాస్ శుక్రవారం తెలిపారు. మోడల్ స్కూల్ నందు 2023-2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పుట్ట వెంకట శ్రీకాంత్, పసుపల మనోజ్, చల్లా భవ్యశ్రీ, పోగుల మేఘన ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల సిబ్బంది, ప్రిన్సిపాల్‌తోపాటు పాఠశాల పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు అభినందించారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

### - రూ.3 లక్షలు ఆస్తినష్టం



**ఆదోనిలీగల్, లైఐ12, ప్రభాతవార్త;** పట్టణంలోని విజయనగర్ కాలనీలో శుక్రవారం ఉదయం విద్యుత్ షార్ ్ట సర్క్యూట్ ప్రమాదంలో గుడిసె దగ్ధమయ్యింది. కాలనీలో కాంతారావు అనే వ్యక్తి గత 30 సంవత్సరాల నుంచి జీవనం సాగిస్తున్నారు. ఆ గుడిసె పక్కనే విద్యుత్ స్తంభానికి తీగలు భారీ స్థాయిలో వేలాడుతున్నాయి. గాలి రావడంతో ఒక తీగ మరొక తీగను తగిలి గుడిసెపై పడ్డాయి. దీంతో విద్యుత్ షార్ ్ట సర్క్యూట్‌తో ఇంట్లో ఉన్న టీవీ, ఫ్రిడ్జ్, కూలర్, బట్టలు, ఫ్యాన్, బీరువా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో దాదాపు రూ.3 లక్షలు దాకా ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పి వేశారని తెలిపారు.

## మేయర్, కమిషనర్‌లను కలిసిన తపాలాశాఖ అధికారులు



**కర్నూలు మున్సిపల్, జూలై 12, ప్రభాతవార్తః** నగర పాలక సంస్థ మేయర్ బివై రామయ్య, కమిషనరు ఏ భార్గవ్ తేజలను నగర పాలక సంస్థ కార్యాలయంలో తపాలా శాఖాధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. తపాలాశాఖకు సంబంధించి అధార్, పాస్‌పోర్ట్ సేవలు, జీవిత భీమా, ప్రమాదభీమా పథకాలపై చర్చించారు. అనంతరం శ్రీరామజన్మ భూమి మందిర స్మారక తపాలా స్టాంప్‌ల నమూనాలను మేయర్, కమిషనర్‌లకు అందజేశారు. కార్యక్రమంలో ఇండియా పోస్టు పే మెన్స్ బ్యాంకు సీనియర్ మేనేజరు ఎం అజీజుద్దీన్, కర్నూలు ప్రాంతీయ పోస్టాఫీసు సూపరింటెండెంట్ జి జనార్ధన్‌రెడ్డి, పబ్లిక్ రిలేషన్ ఇన్స్‌స్పెక్టర్ ఎంసి మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## హంతకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం :- ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని,జూలై 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగనాథనహళ్లి గ్రామంలో మహిళను దారుణ హత్య చేసిన హంతకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. నాగనాథనహళ్లి గ్రామంలో శుక్రవారం ఉదయం పొలంలో దారుణ హత్యకు గురైన మహిళ కుటుంబ సభ్యులను ఆదోని ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే పార్థసారథి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై చాలా సీరియస్‌గా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ ఘటనకు కారణమైన వారు ఎంతటివారైనా ఏ పార్టీకి చెందిన వారైనా అధికారులతో కలిసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆదోని నియోజకవర్గంలో ఇలాంటి ఘటన జరగడం చాలా భాదాకరమని ఇలాంటివి మళ్లీ జరుగకుండ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇక్కడున్న రాజకీయ నాయకులు దళితులను భూ వివాదాల్లో ఇరికిస్తూ దళితులను వాడుకుంటూ వారు రాజకీయంగా,ఆర్థికంగా బలపడుతున్నారని ఇకపై ఇలాంటి వాటికి నేను స్వస్తి పలుకుతానని తెలియజేశారు. ఇప్పటికైనా దళితులు ఇలాంటి రాజకీయ నాయకులకు దూరంగా ఉండి బాగా తెలివి తెచ్చుకుని పిల్లల్ని బాగా చదివించి గొప్పగా బతకాలని కోరారు. ఈ కేసుపై పోస్టుమార్టం అనంతరం భాదితులకు న్యాయం చేయాలని అధికారులకు గట్టిగా ఆదేశాలు ఇచ్చారు.

## తొలగిన అవరోధం...వెడల్పుకు మోక్షం

### – మంత్రి టీజీ భరత్ చొరవతో బుధవారపేట మలుపు వెడలు ్పకు చర్యలు



**కర్నూలు మున్సిపల్, జూలై 12, ప్రభా తవార్త :** బుధవారపేట ప్రభాతవార్తః నగరంలోని 209వ సర్వేనం. రహదారి పరిధిలో బుధవారపేట మెడికల్ కళాశాల గేట్ వద్ద మలుపు దాదాపు దశాబ్దకాలంగా ప్రమాదకరంగా మారిన సంగతి తెలి సిం దే.వాహనాలకు ట్రాఫిక్‌తో ఇబ్బంది కలుగ డంతో పాటు పలుమార్లు ప్రమా దాలు కూడ చోటుచేసుకున్నాయి. ఈవిష యమై ఇటీవల నగరపాలక సమీక్షలో వెడల్పుకు చర్యలు తీసుకోవాలని మంత్రి టీజీ భరత్ అదేశించారు. దీంతో శుక్రవారం నగర పాలక కమిషనరు ఏ బార్గవ్‌తేజ మలుపును పరిశీలించి షాపుల యజమానులతో మాట్లాడారు. రహదారి మాస్టర్ ప్లాన్ ప్రకారం 120అడుగులు ఉండగా 100 అడుగుల రహదారి మాత్రమే ఉన్నట్లు కమిషనరు గుర్తించారు. మలుపుకు అవసరమైన 7 షాపులను తొలగించి వారికి గతిన ప్రత్యామ్నాయ మార్గాలను చూపి న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కమిషనరు అదేశించారు. ఆర్ అండ్ బి, రెవిన్యూ, నగర పాలక పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు సమన్వయంతో మలుపు వెడల్పుకు తగిన చర్యలు చేపట్టాలని కమిషనరు అదేశించారు. కార్యక్రమంలో డిసిపి సంధ్యారాణి, ఏసిపి రంగస్వామిలు పాల్గొన్నారు.

## కౌలు రైతులు పంటసాగు హక్కు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### - సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ



**ఆదోని రూరల్,జూలై 12,ప్రభాతవార్త :** కౌలు రైతులందరు పంటసాగు హక్కుల పత్రాల(సిసిఆర్‌సి) కొరకు దరఖాస్తు చేసుకోవాలని సబ్‌కలెక్టర్ శివనారాయణ శర్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కపటి గ్రామంలో పంట సాగు హక్కు పత్రం మంజూరు కొరకు కౌలుదారులకు,భూ యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పంట సాగు హక్కు చట్టం 2019 సెక్షన్5(బి) ప్రకారం ఈ రుణ అర్హత పత్రము సాగుదారునకు కాల వ్యవధిలో పండిన పంటపై మాత్రమే హక్కు కల్పించడమైనదన్నారు. భూమిపై ఏ విధమైన హక్కు కల్పించలేదన్నారు. భూమిపై సర్వహక్కులు భూ యజమానికి మాత్రమే చెందునని రైతులకు తెలియజేశారు. రుణ అర్హత కార్డు పంట రుణం,పంటల భీమా,ఇన్‌పుట్ సబ్సీడీ,పంటనష్టం మాత్రమే పొందగలరన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు తదితర ఆర్థిక సంస్థలు ఈ కార్డుదారునకు ఇచ్చిన పంట రుణమును తిరిగి వసూలు చేసుకొనుటలో ఫల సాయముపై మాత్రమే హక్కు కలిగి ఉంటారన్నారు. ఆదోని మండలానికి 2440సిసిఆర్‌సి కార్డులను లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు. మండల తహశీల్దార్,వ్యవసాయాధికారి అశోక్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వరదేంద్రతీర్థుల మధ్యారాధన వేడుకలు



**మంత్రాలయం,జూలై 12,ప్రభాతవార్త:** మహారాష్ట్రలోని పూణే పట్టణంలో వెలసిన శ్రీవరదేంద్రతీర్థుల మధ్యా రాధన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పీఠాధిపతి శ్రీ వరదేంద్రతీర్థుల మూలబృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పంచామృతాభిషేకం,మూలరాముల పూజ,మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు.ఈ వేడుకల సందర్భంగా పీఠాధిపతి నూతనంగా శ్రీ ధీరేంద్రసభా భవనానికి భూమిపూజ చేశారు.ఈ పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.భక్తులకు పీఠాధిపతి అనుగ్రహ సందేశం ఇచ్చారు.అనంతరం భక్తులకు తప్తముద్రధారణ చేశారు.తరలివచ్చిన భక్తులను ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.